సూర్యోదయ వార్త

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 56 | ఆదివారం 22.11. 2026 | పేజీలు :8 | వెల: 2



ఎక్కువ మంది పిల్లలను కనండి!

అమెరికా యువతకు కరోలిన్ లీవిట్ పిలుపు

రాహుల్ వ్యాఖ్యలకు రిజిజు కౌంటర్

- 1962 చైనా యుద్ధంపై క్షమాపణ చెబుతారా?
- దేశాన్ని పేదరికంలో ఎందుకు ఉంచారు?
- భారత్ ప్రతిష్ఠను ఎందుకు తగ్గించారు?
- మోదీని 'రాజీ పడిన ప్రధాని' అన్న రాహుల్



తెలంగాణ కాంగ్రెస్ నూతన ఏఐసీసీ ఇన్‌చార్జిగా బి.ఎం. సందీప్

- నేడు గాంధీభవన్‌లో బాధ్యతల స్వీకరణ.. పార్టీ నేతలతో సమావేశం



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జిగా కర్ణాటకకు చెందిన సీనియర్ నేత బి.ఎం. సందీప్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇన్‌చార్జిగా వ్యవహరించిన మీనాక్షి నటరాజన్ స్థానంలో ఆయనను నియమిస్తూ నవంబర్ 14న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. నేడు హైదరాబాద్‌కు రానున్న ఆయన.. ఉదయం జరిగే టీపీసీసీ రాజకీయ, సలహా కమిటీల ఉమ్మడి సమావేశంలో పాల్గొంటారు. ఇందులో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్, కమిటీల సభ్యులు పాల్గొననున్నారు. అనంతరం సీనియర్ నేతలు, డీసీసీ అధ్యక్షులతో సమావేశం కానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై ఆయన దృష్టి సారించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కర్ణాటకలోని చిక్కమగళూరు ప్రాంతానికి చెందిన సందీప్ యూత్ కాంగ్రెస్ ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. గతంలో ఏఐసీసీ కార్యదర్శిగా గుజరాత్, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల వ్యవహారాల్లో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.



File Photo

కేసీఆర్ భూముల లెక్కలన్నీ అసెంబ్లీలో తేల్చుతాం!


- ల్యాండ్స్ సర్వే ప్రక్రియ దాదాపుపూర్తి
- సర్వే మొదలవగానే కోర్టును ఆశ్రయించిన హరీశ్ రావు మామ
- కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంపై కేసీఆర్‌కు ప్రశ్నలు
- వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌దే అధికారం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

రాజగోపాల్ రెడ్డికి హైకమాండ్ పిలుపు

నవంబర్ 23న బీఎం సందీప్‌తో భేటీ 2

ఏఐను గుడ్డిగా నమ్మొద్దు!

- ఆ సమాచారం కచ్చితమైనదని భావించరాదు: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- ఏఐ వినియోగంపై మార్గదర్శకాలు అవసరం
- క్లయింట్ల వ్యక్తిగత, రహస్య సమాచార అప్‌లోడ్ వద్దు
- కృత్రిమమేధతో జడ్జి మెదడును చదివే చిప్ వస్తుందేమోనని సీజేఐ వ్యాఖ్యసంగం



హైదరాబాద్‌సూర్యోదయ వార్త

న్యాయ విద్య అంతిమ లక్ష్యం సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా చూడటమేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న కార్మికులు, పింఛన్ నిలిచిపోయిన వితంతువులు, న్యాయపరమైన పత్రాలు పొందలేని వృద్ధులు, గృహహింసను ఎదుర్కొంటున్న మహిళలకు న్యాయ సాయం అందించడంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు, న్యాయ విద్యార్థులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలు, పేదల నివాస ప్రాంతాలకు వెళ్లి న్యాయ సహాయం అందించాలన్నారు. కామన్వెల్త్ లీగల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ (సీఎల్ఈఏ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న వార్షిక అంతర్జాతీయ న్యాయ విద్యా సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ... కామన్వెల్త్ అనే పదం అందరి సంక్షేమాన్ని సూచిస్తుందని, ఒకరి శ్రేయస్సును మరొకరి నుంచి వేరుచేయలేమని చెప్పారు.న్యాయ పరిశోధనలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగానికి విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు మార్గదర్శకాలను రూపొందించాలని సూచించారు. జడ్జీల లిప్ రీడింగ్ తెలుసుకోవడంతోపాటు మెదడు కూడా చదివే చిప్ రావొచ్చేమోనని అభిప్రాయపడ్డారు. పరిశోధనకు అవసరమైన సమాచారాన్ని సేకరించడం, క్రమబద్ధీకరించడంలో ఏఐ సాధనాలు ఉపయోగపడతాయని, అయితే వాటి ద్వారా లభించిన సమాచారం కచ్చితమైనదని భావించి గుడ్డిగా స్వీకరించరాదన్నారు. క్లయింట్ల వ్యక్తిగత వివరాలు, రహస్య సమాచారాన్ని సంబంధిత వ్యక్తుల అనుమతి, గోప్యత, భద్రత అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా బాహ్య ఏఐ వ్యవస్థల్లో అప్‌లోడ్ చేయరాదని హెచ్చరించారు.

ఏఐ ప్రభావంపై పునరాలోచన: జస్టిస్ పీఎస్ నరసింహ

న్యాయ విద్యలో ప్రపంచీకరణకు అనుగుణంగా మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ అన్నారు. న్యాయ కళాశాలలను న్యాయపరమైన అంశాలను బోధించే విద్యాసంస్థలుగానే కాకుండా, సమకాలీన సమాజ అవసరాలకు అనుగుణంగా న్యాయ పరిజ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా పునర్వ్యవస్థీకరించాలని సూచించారు. ఏఐ ప్రభావం సమాచారాన్ని సులభంగా పొందడానికే పరిమితం కావడం లేదని, మనిషి ఆలోచించే, తర్కించే, విశ్లేషించే విధానాలపైనా ప్రభావం చూపుతోందన్నారు.



జేఈఈ మెయిన్ దరఖాస్తులకు నేడే ఆఖరి గడువు!

జనవరి 20 నుంచి తొలి విడత పరీక్షలు



ఏఐ డిటెక్టర్లను నమ్మి విద్యార్థులను శిక్షించొద్దు!

- ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్



గాంధీలో పసికందు కిడ్నాప్

.. వివరాలు 2లో

దమ్ముంటే వైట్ పేపర్ విడుదల చేయి: సీఎంకు హరీశ్‌రావు సవాల్

: 'రాష్ట్రానికి రెండేళ్ల నుంచి పరిశ్రమలకు కార్యదర్శి లేడు. ఐటీకి సెక్రెటరీ లేడు. నువ్వేం పరిశ్రమలను ఆకర్షిస్తవు.. నీ బొంద రేవంత్‌రెడ్డి' అని మాజీమంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఖైరతాబాద్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, శ్రీనాథ్, ఇతర నాయకులకు పార్టీలో చేరిక సందర్భంగా గులాబీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ చీఫ్ సెక్రెటరీకి ఇన్‌చార్జి ఇచ్చారని.. ఆయనకు సమయం ఉంటుందా అని ప్రశ్నించారు. దృష్టి పెట్టగలరా అని పేర్కొన్నారు. ఇంకా వీళ్లు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీ గురించి మాట్లాడుతున్నారని అన్నారు. గతేడాది తెలంగాణ రైజింగ్ పెట్టారని.. ఎన్ని పరిశ్రమలు వచ్చినయి వైట్ పేపర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పని అయిపోయిందని.. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తున్నదని చెప్పడానికి ఈ చేరికలే నిదర్శనమన్నారు. పార్టీ మారిన దానం నాగేందర్‌ను హైకోర్టు డిస్ క్వాలిఫై చేసిందని.. రేపో మాపో ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. ఏ పార్టీలు, ఏ ఏజెన్సీ సర్వే చేసినా బీఆర్ఎస్‌దే అధికారం అనే రిపోర్టు వస్తున్నదని చెప్పారు. రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే పొట్టు పొట్టు తిడుతున్నారని దుయ్యబట్టారు.



అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట

- బాండ్ల పరిశీలనకు షెడ్యూల్!
- ఈ నెల 25 నుంచి బాండ్లు, రశీదుల ధ్రువీకరణ
- రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు
- రూ.447 కోట్ల కుంభకోణంలో 1.65 లక్షల మంది బాధితులు
- అసలు బాండ్లు, ఆధార్, బ్యాంకు వివరాలతో హాజరుకావాలి
- డిపాజిటర్లు, నామినీలు, చట్టబద్ధ వారసులకు అవకాశం

Agri Gold

అగ్రిగోల్డ్ బాధితులకు తెలంగాణ నేర పరిశోధన విభాగం (సీఐడీ) కీలక సమాచారం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.447 కోట్ల అగ్రిగోల్డ్ కుంభకోణంలో నష్టపోయిన 1.65 లక్షల మంది డిపాజిటర్ల బాండ్లు, రశీదుల పరిశీలనకు షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 10 ప్రత్యేక కేంద్రాల్లో అసలు బాండ్లు, నగదు రశీదుల ధ్రువీకరణ, నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు సీఐడీ అధికారులు తెలిపారు.



తుపాకులు కొనుక్కోండి!

- హిందువులకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదాస్పద పిలుపు
- భవిష్యత్తులో హిందువుల భద్రతకు ముప్పు ఉందంటూ వ్యాఖ్యలు

సీఎం తీరుతోనే ఏపీ జల దోపిడీ

- నాగార్జున సాగర్ పై ఏపీ అక్రమ ప్రాజెక్టును వారం రోజుల్లో నిలిపివేయించాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత 2





హైదరాబాద్‌లో విచ్చలవిడిగా డ్రగ్స్ సరఫరా!

మత్తు పదార్థాల బారిన పడుతున్న యువతపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆందోళన

మూతపడిన పరిశ్రమల్లో డ్రగ్స్ తయారీ..

ఇళ్ల మేడలపై గంజాయి సాగు

నాటు సారా విక్రయదారులపై బైండోవర్ కేసులు..

- ఏడుగురికి తహసీల్దార్ ఎదుట బైండోవర్.
- మళ్లీ పట్టుబడితే లక్ష జరిమానా, ఏడాది జైలు శిక్ష..



- పినపాక,నవంబర్ 21(సూర్యోదయ వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో నాటు సారా విక్రయాలకు పాల్పడుతున్న ఏడుగురిపై ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టారు. వివిధ గ్రామపంచాయతీలకు చెందిన ఏడుగురిని గుర్తించి పినపాక తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ కేసులు నమోదు చేసి హెచ్చరికలు జారీ చేశారు.మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన ఇద్దరు, భూపాలపట్నం గ్రామపంచాయతీకి చెందిన ముగ్గురు, దుగినపల్లి గ్రామపంచాయతీకి చెందిన ఇద్దరు నాటు సారా విక్రయదారులను ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వీరిని పినపాక తహసీల్దార్ కార్యాలయంలో హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పినపాక తహసీల్దార్ జి. శ్రీనివాసరావు నాటు సారా విక్రయాలకు పాల్పడవద్దని వారిని మందలించారు. బైండోవర్ అయిన అనంతరం ఏడాది కాలంలో మళ్లీ నాటు సారా విక్రయాలు చేస్తూ పట్టుబడితే రూ.లక్ష జరిమానాతో పాటు ఏడాది జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.మండలంలో నాటు సారా తయారీ, విక్రయాలు, అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగిస్తామని ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నాటు సారా విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్, ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేశారు....

ఉపాధి కూలీలకు పనిముట్ల పంపిణీ.



పినపాక, నవంబర్ 21(సూర్యోదయం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని పినపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో వి.బి.జి. రాంజీ పథకం కింద ఉపాధి పనులు చేపట్టే కూలీలకు పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 60 మంది ఉపాధి కూలీలకు గ్రామ సర్పంచ్ అరిగెల అలివేలు, ఉపసర్పంచ్ బొడా తిరుపతయ్య చేతుల మీదుగా పారలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అరిగెల అలివేలు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న అదనపు పని దినాలను కూలీలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ఉపాధి పనుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంతో పాటు కూలీల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.కూలీలకు అవసరమైన పనిముట్లను అందుబాటులో ఉంచడం ద్వారా పనులు సులభతరమవుతాయని, ప్రతి ఒక్కరూ ఉపాధి పనుల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ సోంపల్లి శ్రీను, వి.బి.జి. రాంజీ పథకం కూలీలు, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 40 రకాల ఆట వస్తువులు పంపిణీ..

- విద్యార్థుల మానసిక ఎదుగుదలకు అట వస్తువులు ఎంతో ఉపయోగపడతాయి..
- తాడ్వాయి మండల విద్యాశాఖ అధికారి- గడ్డి శ్రీనివాస్..



తాడ్వాయి. ములుగు జిల్లా. నవంబర్ 21 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ఇంద్రనగర్ అంగన్వాడీ సెంటర్లోని ప్రదమ్ ఎన్ జి ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు 40 రకాల ఆట వస్తువులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రథం సంస్థ ఇచ్చిన ఆట వస్తువులు చాలా విలువైనవి అని అవి విద్యార్థులు మానసికంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రథమ్ సంస్థ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సుమతి అంగన్వాడి టీచర్ మంజుల ప్రథమ్ సంస్థ కోఆర్డినేటర్ అనిల్ ఆయా శ్యామల. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

నవంబర్ 30న వెంకటాపురం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

వెంకటాపురం. నూగూరు. నవంబర్ 21 (సూర్యోదయ వార్త.)

– 1/70 చట్టాన్ని రద్దు చేయాలని గిరిజనేతరులు సుప్రీమ్ కోర్టు లో పిటిషన్ వేసి,ఐదో షెడ్యూల్ ప్రాంతాన్ని విచ్ఛిన్నం కుట్రను తిప్పికొట్టాలి..5 వ షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయుటకై,నవంబర్ 30 ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి ప్రచారంలో భాగంగా శనివారం నాడు ఆదివాసి సంఘాల కార్యచరణ వేదికగా కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ.1/70 చట్టం ఐదో షెడ్యూల్ లో ఉన్న ఆదివాసీల భూములకు రక్షణ కోసమే కాదని,ఆదిమ తెగల ఆస్తిత్వానికి, ఆదివాసీల సంస్కృతీ, సంప్రదాయాలను,వాటి ఉనికిని కాపాడడానికి వచ్చిన,రాజ్యాంగ బద్ధమైన చట్టమని అన్నారు.నేడు ఈ చట్టానికి ఆదివాసీల ఉనికికి ప్రమాదం ఏర్పడే విధంగా గిరిజనేతరులు 1/70 చట్టాన్ని తీసివేయాలని కోర్టును ఆశ్రయిస్తున్నారని,ఇది ఆదివాసి సమాజం గమనించాలని అన్నారు.దీని పై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా ముందడుగు వేయకుండా మౌనంగా ఉంటోందని,ప్రభుత్వ మౌనం ఆదిమ తెగల ఆస్థిత్వానికి పెనుముప్పు ఏర్పడుతుందని



,ఐదో షెడ్యూల్ భూభాగంలోని ఖనిజ సంపదను దోచుకు తినడానికి ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని,దిన్ని ఆదివాసి సమాజం గమనించాలని నాయకులు అన్నారు. ఒక 1/70 చట్టం మాత్రమే కాదు, పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు కూడా అమలుకు నోచుకోవడం లేదని.మనం ఇలాగే ప్రభుత్వ విధానాలను ప్రశ్నించక పొతే మన మౌనమే మనకు భవితరాలకు మరణ శాసనం కాబోతోంది ఆవేదన వ్యక్తం చేశారు.నేడు ఆ చట్టాల ఉనికి ప్రమాదం ఏర్పడ్డది. వారి వారసులుగా , వాడిరి ఆశయాలను సాధిద్దాం.రాజకీయ పార్టీలకు అతీతం గా మన మౌన సంకెళ్లు తెంచుకోని నవంబర్ 30 న ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తలపెట్టిన వెంకటాపురం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి ఆదివాసి ప్రజలు,ప్రజా స్వామిక



వాదులు,ప్రజా ప్రతినిధులు,మేధావులు వేలాదిగా తరలి రావాలని పిలునిచ్చారు.ఈ కరపత్ర ఆవిష్కరణలో తుడుం దెబ్బ,జాతీయ నాయకులు యాసం రాజు,జిల్లా అధ్యక్షుడు సిద్ధబోయిన సర్వేశ్వరరావు,బొగ్గుల బిక్షపతి,మండల అధ్యక్షుడు కణితి వెంకటకృష్ణ,ఆదివాసి నవ నిర్మాణసేన ,రాష్ట్ర అధ్యక్షుడు కోర్స నరసింహమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,జిల్లా కన్వీనర్ కుంజ మహేష్, ఉపాధ్యక్షుడు కంతి విజయ్,గొండ్వానా సంక్షేమ పరిషత్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి,జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,మండల నాయకులు పూనెం నితిన్,బి. నరసింహమూర్తి, ఆదివాసి సంక్షేమ పరిషత్,ములుగు జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్,మండల అధ్యక్షుడు తుర్స కృష్ణ బాబు,తుర్స ప్రశాంత్, సూర్యే తదితరులు పాల్గొన్నారు..

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ..

- కంకణాల లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం.
- మానవత్వానికి మారుపేరుగా నిలుస్తూ.. కష్టకాలంలో బాధిత కుటుంబానికి భరోసా
- మండల కాంగ్రెస్ నాయకులు...

ఏటూరునాగారం, నవంబర్ 21: - (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆత్మీయతతో చేయూత అందించడం కాంగ్రెస్ పార్టీ సామాజిక బాధ్యతగా భావిస్తుందని నాయకులు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) , ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ , ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘణపురం గ్రామానికి చెందిన



కంకణాల లక్ష్మి మరణించడంతో, వారి కుటుంబానికి అండగా నిలుస్తూ దశదినకర్మల నిర్వహణ నిమిత్తం కాంగ్రెస్ పార్టీ తరపున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయి విషాదంలో ఉన్న బాధిత కుటుంబానికి తమ వంతు సహాయం అందించడం మానవతా దృక్పథానికి నిదర్శనమని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, అవసరమైన సమయంలో అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ తాజుద్దీన్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వరదల హనుమంత్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సర్వా ఆక్షిత్, మండల ప్రధాన కార్యదర్శి సరికొప్పుల శ్రీనివాస్, అధికార ప్రతినిధి గంపల శివ, రతన్, టౌన్ ప్రెసిడెంట్ రంజిత్ కుమార్, నాయకులు ఎండీ గౌస్, శ్రీనివాస్, కిరణ్, రఘు, యూత్ ఉపాధ్యక్షుడు జిమిడ కళ్యాణ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు....

రాంపురంలో ఘనంగా వాడ బలిజ మత్స్యకారుల ప్రపంచ దినోత్సవ వేడుకలు



- వాజేడు, నవంబర్ 21 (సూర్యోదయ వార్త):

– ములుగు జిల్లా వాజేడు మండలం రాంపురం గ్రామంలో వాడ బలిజ మత్స్యకారుల ప్రపంచ దినోత్సవ వేడుకలను గ్రామస్తులు, కమిటీ సభ్యులు ఘనంగా, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మత్స్యకారుల ఐక్యతను చాటుతూ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మిఠాయిలు పంచుకుని సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లే నరేష్ మాట్లాడుతూ.. మత్స్యకారులమైన మనం గంగాపుత్రులమని గర్వంగా చెప్పుకునే రోజు అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ రంగంలోనైనా, రాజకీయ రంగంలోనైనా మత్స్యకారులకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ముఖ్యంగా బీసీ వర్గాలకు న్యాయం జరగాలని, చదువుకున్న బీసీ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో తగిన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మత్స్యకారుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లే నరేష్, ఉపాధ్యక్షులు గార రాంబాబు, యూత్ అధ్యక్షులు తోట సారబాబు, గగ్గూరి శ్రీధర్, తోట మనోజ్, టేకుల మహేష్, తోట నరసింహులు స్వామి, బొల్లే రాంబాబు, తోట చిన్న లాలయ్య, తోట రంజిత్, బొల్లే ప్రవీణ్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, పిల్లలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గంగాపుత్రుల ఐక్యత వర్ధిల్లాలి..



ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు.

ఏటూరునాగారం, నవంబర్ 21: (సూర్యోదయ వార్త.)

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు సజావుగా విక్రయించుకునేలా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం రొయ్యూరు గ్రామంలోని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అక్కడ చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలుకు తీసుకొచ్చిన ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించి, నిబంధనల ప్రకారం తేమ శాతం తగ్గిన అనంతరం ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం ఆరబెట్టేందుకు సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైనన్ని టార్పాలిన్లు ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ధాన్యంలో తేమ శాతం తగ్గిన వెంటనే ప్యాకింగ్ ప్రక్రియ చేపట్టేందుకు తగినన్ని గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచాలని, ప్యాక్ చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు సకాలంలో తరలించేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పీఓ సూచించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వ, ఆరబెట్టడం, ప్యాకింగ్, రవాణా ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు..

రైతులతో ముఖాముఖి.. ప్రభుత్వ మద్దతు ధరపై అవగాహన:..

– అనంతరం కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో పీఓ మాట్లాడి వారి పంట సాగు వివరాలు, పంటల సరళి, ఎకరాకు



వచ్చిన దిగుబడి పరిమాణం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం మద్దతు ధర, అదనపు బోనస్ మొత్తానికి సంబంధించిన వివరాలను రైతులకు వివరించి అవగాహన కల్పించారు.రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకునే సమయంలో అవసరమైన సహకారం అందించాలని, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని పీఓ సూచించారు.ధన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్యాకింగ్ సామగ్రి, రవాణా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు సకాలంలో సేవలు అందేలా సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించారు..



చిరుతపల్లి సమ్మక్క,సారలమ్మ ఆలయంలో నూతన బోర్ ఏర్పాటు.

కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన సర్పంచ్. నల్లే బోయిన ఆదిలక్ష్మి..

వెంకటాపురం. నూగూరు. నవంబర్ 21 (సూర్యోదయ వార్త.)

– ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చిరుతపల్లి గ్రామంలోనే శ్రీ సమ్మక్క సారలమ్మ. (సడలమ్మ) ఆలయం కు ఐటీడీఏ ద్వారా మంజూరైన నూతన బోర్ కు సర్పంచ్. నల్లే బోయిన ఆదిలక్ష్మి. కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోచరుతపల్లి గ్రామ పెద్దలు కుర్సం మల్లేష్, కోరం జానకిరావు, వార్డు సభ్యురాలు కురసం దీప్తి చేలె నాగేశ్వరావు, నల్లబోయిన సుధాకర్,చేలే.రామారావు, చేలే. ప్రసాద్(టీచర్), పూనెం.రమేష్,పూజారి.చే లె.చిన వీరయ్య , కుర్సం రాంబాబు ,పాయం.ప్రసాద్. తలపతి చేలే.నర్సయ్యా వడ్డే..సిద్దెబోయిన. సమ్మయ్య తదితరులు పాల్గొనడం జరిగింది...

ప్రతి కుటుంబానికి ఒక భరోసా.

గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్.

బోదెబోయిన భరత్ కుమార్.



- వాజేడు, నవంబర్ 21 (సూర్యోదయ వార్త):

– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీలో శనివారం మొదటి రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్, ఉప సర్పంచ్ బండారి రాజశ్రీ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పథకం ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నరు...

లింగాలలో రెండు నూతన ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు..

లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్.. మొగిలిపల్లి రవీందర్.



తాడ్వాయి. ములుగు జిల్లా. నవంబర్ 21 - (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయతీ పరిధిలోని లింగాల గ్రామంలో శనివారం లైన్ మెన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండు నూతన డి టి ఆర్ (ట్రాన్స్ ఫార్మర్లు) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్. మొగిలిపల్లి రవీందర్ కొబ్బరికాయ కొట్టి ఆ నూతన డి టి ఆర్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ చేపల సురేష్. అసిస్టెంట్ లైన్మెన్ కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం.పంపిణీ.

- కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులులి...

ప్రతి కుటుంబానికి 5 లక్షల భరోసా.



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 21 (సూర్యోదయ వార్త.)

– తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలని లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించింది.కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వం మంత్రి సీతక్క ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేట్టిపెల్లి వెంకటేశ్వర్లు.వంబర్ 21 శనివారం మంగపేట మండల కేంద్రంలోని మంగపేట గ్రామపంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పేదలకు కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తుందని అన్నారు ఈ పథకాన్ని మంగపేట మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహబూబ్ ఖాన్. మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి చాద మల్లయ్య, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొమరగిరి సామ్రాజ్యం, మహిళ గ్రామ కమిటీ అధ్యక్షురాలు సిద్ద బత్తల వెంకట నాగలక్ష్మి, మంగపేట మండల సీనియర్ నాయకులు చాదా శేఖర్, బండపల్లి రవి గౌడ్, డాక్టర్ శ్రీను వాస్ తదితరులు పాల్గొన్నారు..

పాండవుల వారసత్వం.. నాయకపోడు వీరత్వం!

మంగపేట, నవంబర్ 21 (సూర్యోదయ వార్త.)



ఆదివాసీ సమాజంలో నాయకపోడు (నాయక్పోడ్) తెగకు వేల సంవత్సరాల ఘనమైన చరిత్ర, అద్భుతమైన సాంస్కృతిక వారసత్వం ఉన్నాయని ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం మండలఅధ్యక్షుడు చాదా శేఖర్ అన్నారు. కేవలం నేటి తరం మాత్రమే కాదు, మహాభారత కాలం నుంచే మా మూలాలు, మా ఉనికి ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.మహాభారతంలో పాండవులు ధర్మం కోసం, న్యాయం కోసం చేసిన పోరాటం, అరణ్యవాస కాలంలో అడవిని ఆశ్రయించి ప్రకృతితోమమేకమై జీవించిన విధానం నాయకపోడు తెగ జీవన విధానానికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. “నాయక్” అంటేనే ముందుండి నడిపించే నాయకత్వం అని, నాటి పాండవుల ధైర్యసాహసాలు, ఐకమత్యం, ఆత్మగౌరవ స్ఫూర్తి మా రక్తంలోనే ఉన్నాయని తెలిపారు. తరతరాలుగా అడవిని, ప్రకృతి సంపదను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, సొంత ఆచార సంప్రదాయాలతో స్వయంప్రతిపత్తితో జీవిస్తున్న గొప్ప జాతి నాయకేపోడు జాతి అని కొనియాడారు.మన చరిత్రను మనం తెలుసుకున్నప్పుడే మన శక్తి ఏంటో ప్రపంచానికి తెలుస్తుందని, పాండవుల స్ఫూర్తితో నాయకపోడు తెగ ప్రజలంతా ఒక్కతాటిపైకి వచ్చి మన హక్కులను, సంస్కృతిని కాపాడుకుంటూ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని పిలుపునిచ్చారు.

– చాదా శేఖర్, మండల అధ్యక్షుడు,ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం,..

విద్యార్థులు ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టుకోవాలి..

- తాడ్వాయి ఎంఈఓ గడ్డి శ్రీనివాస్..

తాడ్వాయి. ములుగు జిల్లా. నవంబర్ 21 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



ఏ ల్టా ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఒలింపియాడ్ మండల స్థాయి పోటీలు టీ డబ్బులు ఏ హెచ్ ఎస్ బాలికల పాఠశాల తాడ్వాయి లో శనివారం నిర్వహించారు .. ఈ కార్యక్రమం కూ అతిథులుగా హాజరైన ఏ టి డి ఎ అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టుకోవాలని ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడే విధంగా తయారు కావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఎంఈఓ గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తప్పులు మాట్లాడిన సరే ధైర్యంగా మాట్లాడాలని అలా మాట్లాడుతూ ఉంటేనే ఇంగ్లీషు అలవోకగా నేర్చుకోవచ్చని చెప్పారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులుపాపారావు పొన్నంసాంబయ్య , రమేష్ ,వెంకటేశ్వర్లుసర్ సింగ్ ,రవికుమార్ ,నణ , ఉషా ,సునీత ,నవనీహ , శ్రీలత ,ప్రభాకర్ .రాంచర్ విద్యార్థులు ....హాజరయ్యారు.

స్కూటీని ఢీ కొట్టిన బస్సు.. యువతికి గాయాలు.

- ములుగు. నవంబర్ 21 - (సూర్యోదయ వార్త..)



– మురుగు జిల్లా కేంద్రం శివారులో జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ములుగు లోనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్న వెంకటాపూర్ వాసి చందన స్కూటీపై విధులకు హాజరైనందుకు వస్తుండగా వెనుక నుంచి వచ్చిన బస్సు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం సమాచారాన్ని అందుకున్న 108 ఈఎంటి మహేష్. పైలెట్ అనిల్. ఆ యువతిని ఆంబులెన్స్ లో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

లింగాలలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం పంపిణీ ప్రారంభం.

- **అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుంది.**
- **గ్రామపంచాయతీ సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్..**

తాడ్వాయి. ములుగు జిల్లా. నవంబర్ 21.- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ములుగు జిల్లా తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయితీ పరిదిలో లింగాలలో ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో భాగంగా శనివారం లింగాల గ్రామపంచాయతీలో మొగిలి పెల్లి రవీందర్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ మోడెమ్



రాజేష్ 50 కుటుంబాలకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. . ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ . మొగిలిపల్లి రవీందర్ మాట్లాడుతూ. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కకుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని. ప్రతి ఒక్కరు ఈ పథకం నమోదు చేసుకోవాలని సూచించారు . . ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు చేపల సురేష్, కోరం రంజిత్ కుమార్ ఓకే ప్రకాష్ పూసం స్వరూప గ్రామస్తులు పూణేం సుధాకర్ చెన్నూరు సతీష్ లు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి పిలుపు

కొత్తగూడెం (త్రివర్ణ భూమి న్యూస్)

ప్రజాసౌలభ్యం, సంక్షేమ పథకాల పారదర్శక అమలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోందని 28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో శనివారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రవ ంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు పారదర్శకంగా అందించడమే ఇందిరమ్మ ప్రభుత్వ



లక్ష్యమన్నారు. రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ దుకాణాల వద్ద ఉచితంగా స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త కార్డులతో ప్రజలకు మరింత సౌలభ్యం కలుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 5 లక్షల కుటుంబ జీవిత బీమా పథకాన్ని కూడా అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్త రేషన్ కార్డుల్లో పేర్లు, ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకుని వాటి ప్రయోజనాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పరిపాలన అధికారి శేషమ్మ, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు, అంగన్‌వాడీ టీచర్లు సామల కృష్ణవేణి, కలవల సౌజన్య, కంచం రజిత, దేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శంకరాజుపల్లి సర్పంచ్ దేవులపల్లి విజయకుమార్ జన్మదిన వేడుకలు..

- **గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడికి నాయకులు, కార్యకర్తల అభినందనల వెల్లువ.**

ఏటూరునాగారం, నవంబర్ 21:. (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

శంకరాజుపల్లి గ్రామ సర్పంచ్, ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయకుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఆయన స్వగృహంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయకుమార్ పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేవులపల్లి విజయకుమార్ రాజకీయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంతో పాటు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.ప్రజలతో మమేకమై,



కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న విజయకుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, నిండు నూరేళ్ల జీవితంతో పాటు రాజకీయంగా మరిన్ని విజయాలు కలగాలని నాయకులు, కార్యకర్తలు మనస్ఫూర్తిగా శు భాకాంక్షలు తెలిపారు.ఈ జన్మదిన వేడుకల్లో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు...



చెట్టును ఢీ కొట్టిన టిప్పర్.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు..

వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 21 - (సూర్యోదయ వార్త.)

– ములుగు జిల్లా వాజేడు మండలం లో అదుపుతప్పి ఓ టిప్పర్ చెట్టును ఢీ కొట్టింది. చెరుకూరు నుంచి పెద్ద గొల్లగూడెం వైపు వస్తున్న టిప్పర్ అదుపుతప్పి కుడి వైపు వరి పొలాల్లోకి దూసుకెళ్లి చింత చెట్టు ను డి కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు వెన్నుపూస విరిగింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటి సతీష్ . పైరేట్ రాజస్వామి ఘటన స్థలానికి చేరుకొని బాధితులని మెరుగైన వైద్యం కోసం ఏటూరు నాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు..





రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి: కేటీఆర్

గచ్చిబౌలిలోని మెటా కార్యాలయం వద్ద తెలంగాణ యూత్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు భారీ నిరసన చేపట్టడం.. కార్యాలయంపై దాడికి పాల్పడటాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ‘ఎక్స్’లో ఖండించారు. ఈ ఘటన కేవలం కార్యాలయ అద్దాలను మాత్రమే ధ్వంసం చేయలేదని.. దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ సంపాదించుకున్న విశ్వసనీయతను, పెట్టుబడిదారుల్లో ఉన్న నమ్మకాన్ని కూడా దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న హైదరాబాద్ బ్రాండ్ ఒక్కరోజులో ఏర్పడలేదని.. అనేక ఏళ్లపాటు అనుసరించిన, వ్యాపార అనుకూల విధానాలు, తాము కష్టపడి నిర్మించిన పారిశ్రామిక వాతావరణం ఫలితంగానే హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. అనేక ప్రయత్నాల తర్వాత మెటా సంస్థ భారతదేశంలోని అతిపెద్ద క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిందని.. నగరంలో సురక్షితమైన, అనుకూలమైన పని వాతావరణం ఉంటుందని తాము హామీ ఇచ్చి భరోసా కల్పించినందుకే మెటా సంస్థ తన అతిపెద్ద కేంద్రం ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంచుకుందని గుర్తుచేశారు. సోషల్ మీడియా ఖాతాలను మెటా నిలిపివేయడాన్ని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ మూర్ఖులు మెటా కార్యాలయాన్ని ధ్వంసం చేయడం గొప్ప విషయంగా భావించడమే కాకుండా.. దాన్ని బహిరంగంగా గొప్పగా చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీ తీరుకు నిదర్శనమని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో మెటా వంటి ఒక్క పెద్ద అంతర్జాతీయ బ్రాండ్‌నైనా హైదరాబాద్‌కు తీసుకురాగలిగిందా? అని ప్రశ్నించారు.



ఏటూరు నాగారం ఐటిఐ. ఏటీసీని సందర్శించిన తాడ్వాయి ఆశ్రమం పాఠశాల బాలికలు.

ఏటూరు నాగారం. నవంబర్ 21.- (సూర్యోదయ వార్త.)

– ములుగు జిల్లా తాడ్వాయి ఆశ్రమ బాలికల పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థినీలు. ఏటూరు నాగారం ప్రభుత్వ ఐటిఐ ఏటీసీని సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ సాంకేతిక కోర్సులు. యంత్ర పరికరాల పనితీరు. ప్రాక్టికల్ శిక్షణ. ఉద్యోగ అవకాశాలు. కెరియర్ గైడెన్స్పై అధికారుల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రేవతి. ఐటిఐ ఇన్చార్జి ప్రిన్సిపాల్. యాదగిరి. ఏటీవో మూవీని కుమార్. సీనియర్ అసిస్టెంట్ ఎండి సాదిక్ పాల్గొన్నారు.

బాల్యవివాహాల నివారణకు గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు

రాయికల్, నవంబర్ 21

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ కమిటీ (సీడబ్ల్యూసీపీసీ) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్--షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నీరజ బాల్యవివాహాల నివారణ, బాలల హక్కులు, బాలికల విద్య ప్రాముఖ్యతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు

ఉదయం నిద్ర లేవగానే చాలా సేపటి వరకు నడుము బిగుతుగా ఉంటుందా



దయం నిద్రలేవగానే నడుము బిగుసుకుపోయినట్టు అనిపించడం చాలామందికి సాధారణ సమస్యగా కనిపిస్తుంది. అయితే ఈ నొప్పి ప్రతిరోజూ కొనసాగుతూ గంటల పాటు తగ్గకపోతే, అది తీవ్రమైన వెన్నెముక సమస్యకు సంకేతం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అంకిలోజింగ్ స్పాండిలైటిస్ అనే ఆటో ఇమ్యూన్ వ్యాధి ప్రారంభ లక్షణంగా దీన్ని పరిగణిస్తున్నారు. తాజాగా వచ్చిన ఒక అధ్యయనం ప్రకారం హోల్ బాడీ క్రయోథెరపీ అనే చికిత్సా విధానం ఈ సమస్యతో బాధపడుతున్న వారికి ఉపశమనం కలిగించే అవకాశముందని వెల్లడైంది. అంకిలోజింగ్ స్పాండిలైటిస్ అనేది వెన్నెముక, కీళ్లను ప్రభావితం చేసే దీర్ఘకాలిక ఇన్ఫ్లమేటరీ వ్యాధి.

వెంటనే వైద్యులను సంప్రదించాలి..ఈ సమస్య ఉన్నవారిలో ఉదయం సమయంలో నొప్పి, బిగుతు, కదలికల్లో ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తాయి. శరీరం విశ్రాంతిలో ఉన్నప్పుడు కండరాలు గట్టిపడటం వల్ల ఉదయాన్నే నొప్పి తీవ్రమవుతుందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా యువతలో ఈ సమస్య పెరుగుతున్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. నిపుణుల ప్రకారం కొన్ని లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ఉదయం నడుము నొప్పి గంటకు పైగా కొనసాగడం, ప్రతిరోజూ పునరావృతం కావడం, విశ్రాంతి తీసుకున్నప్పుడు నొప్పి పెరగడం, కదలికలతో కొంత ఉపశమనం కలగడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. కుటుంబంలో ఆర్థరైటిస్ చరిత్ర ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. యూరోపియన్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన తాజా సమీక్షలో హోల్ బాడీ క్రయోథెరపీ వల్ల అంకిలోజింగ్ స్పాండిలైటిస్ రోగులకు ప్రయోజనం కలగవచ్చని వెల్లడైంది.

క్రయోథెరపీతో మెరుగైన ఫలితాలు..మొత్తం 310 మంది రోగులపై నిర్వహించిన ఐదు అధ్యయనాల డేటాను విశ్లేషించగా, ఈ థెరపీ వల్ల నొప్పి, ఉదయపు బిగుతు తగ్గినట్లు గుర్తించారు. అలాగే శరీర కదలికలు మెరుగుపడటంతోపాటు రోగుల జీవన నాణ్యత కూడా కొంత మెరుగైనట్లు అధ్యయనంలో తేలింది. క్రయోథెరపీ అనేది శరీరాన్ని అత్యల్ప ఉష్ణోగ్రతలకు కొద్దిసేపు గురిచేసే చికిత్సా విధానం. సాధారణంగా మైనస్ ఉష్ణోగ్రతల్లో 80 సెకన్ల నుంచి మూడు నిమిషాల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. దీని వల్ల శరీరంలోని ఇన్ఫ్లమేషన్ తగ్గి కండరాలు సడలుతాయి. అయితే ఇది పూర్తిస్థాయి చికిత్స కాదని, కేవలం సహాయక థెరపీగా మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేస్తున్నారు.అందరికీ పడకపోవచ్చు..అయితే ఈ థెరపీ అందరికీ అనుకూలం కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

గర్భధారణ సమయంలో మహిళలకు వచ్చే ముఖ్యమైన సమస్యలు ఇవే.....

గర్భధారణ ప్రతి మహిళ జీవితంలో ఎంతో ఆనందకరమైన దశ. అయితే ఈ సమయంలో శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకోవడంతో కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇవి తల్లి, బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి.

అందుకే గర్భధారణ సమయంలో క్రమం తప్పని వైద్య పరీక్షలు, పోషకాహారం, ఆరోగ్యకర జీవనశైలి చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రక్తహీనత, అధిక రక్తపోటు, గర్భకాల మధుమేహం వంటి సమస్యలను ముందుగానే గుర్తిస్తే ప్రమాదాలను తగ్గించే అవకాశం ఉంటుంది. ప్రతి సంవత్సరం ఇదే విషయంపై నేషనల్ సేఫ్ మదర్‌హుడ్ డేను ఈ సమయంలో నిర్వహిస్తారు. గర్భిణీల ఆరోగ్యం, మాతృ మరణాల తగ్గింపు, సురక్షిత ప్రసవాలపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. సరైన వైద్య సేవలు, గర్భధారణ సమయంలో పరీక్షలు, ప్రసవానంతర సంరక్షణ ప్రతి మహిళకు అందాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.గర్భస్థ సమయంలో మధుమేహం..ఇక గర్భధారణ సమయంలో ఎక్కువగా కనిపించే సమస్యల్లో గర్భకాల మధుమేహం ఒకటి. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీని వల్ల శిశువు అధిక బరువుతో పుట్టే అవకాశం ఉండటంతో పాటు ప్రసవ సమయంలో సమస్యలు వస్తాయి.



రొమ్ము క్యాన్సర్ లక్షణాలను గుర్తించడం ఎలా..?




ప్రస్తుతం మహిళల్లో అత్యంత సాధారణంగా కనిపిస్తున్న క్యాన్సర్‌లలో రొమ్ము క్యాన్సర్ ముందు వరుసలో ఉంది. ముఖ్యంగా 40 ఏళ్ల పైబడిన మహిళల్లో ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.కానీ ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయమవుతుంది. అందుకే రొమ్ములో వచ్చే మార్పులను స్వయంగా పరిశీలించడం, ఏవైనా అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. ఇలా చేయడం వల్ల చాలా మంది మహిళలు ఈ వ్యాధి నుంచి కోలుకుంటున్నారు. రొమ్ము క్యాన్సర్‌కు ప్రధాన లక్షణాలలో ఒకటి రొమ్ములో గడ్డలు లేదా ఏదో భాగం గట్టిగా అనిపించడం. ఇది తరచూ నొప్పి లేకుండా ఉంటుంది, కానీ గుర్తించకపోతే క్రమంగా పెరిగి సమస్యగా మారుతుంది. అలాగే చంకల కింద గడ్డలు కనిపించడం కూడా ముఖ్యమైన సంకేతం. ఇవి లింఫ్ నోడ్స్‌లో క్యాన్సర్ వ్యాప్తి చెందినట్లు సూచిస్తాయి. ఇంకా రొమ్ము చర్మం రంగు మారడం లేదా మసకబారడం, ఆరెంజ్ తొక్కలా మారడం వంటివి కూడా గమనించాలి. ఈ మార్పులు సాధారణంగా కనిపించకపోయినా, వచ్చినప్పుడు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. చను మొన ప్రాంతంలో మార్పులు కూడా రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించినవే.

భోజనం చేశాక ఈ మూడు రకాల గింజలను తినండి



భోజనం చేసిన తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ, భారంగా అనిపించడం వంటి సమస్యలు చాలా మందిని వేధిస్తుంటాయి. ముఖ్యంగా ఆయిల్ ఎక్కువగా ఉన్న ఆహారం లేదా భారమైన భోజనం చేసినప్పుడు జీర్ణక్రియ నెమ్మదిగా మారుతుంది. ఇలాంటి సమస్యలకు సహజసిద్ధమైన పరిష్కారంగా సోంపు, వాము, జీలకర్ర గింజలను నమలాలని నిపుణులు సూచిస్తున్నారు. సరైన మోతాదులో ఈ గింజలను తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు పొట్ట అసౌకర్యాలు తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. భోజనం తర్వాత ఈ మూడు గింజలను నమలడం భారతీయ సంప్రదాయంలో చాలా కాలంగా ఉంది. అయితే దీనికి శాస్త్రీయ కారణాలూ ఉన్నాయని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. గింజలను నెమ్మదిగా నమలడం వల్ల వాటిలోని సహజసిద్ధమైన సంయోగాలు లాలాజలంతో కలిసి శరీరంలోకి చేరి జీర్ణక్రియను వేగవంతం చేస్తాయని చెబుతున్నారు.జీర్ణ సమస్యలకు అనేక కారణాలు..అసలు భోజనం తర్వాత జీర్ణక్రియ ఎందుకు నెమ్మదిస్తుంది అనే విషయాన్ని పరిశీలిస్తే, అధిక కొవ్వు, రిఫైన్ కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకున్నప్పుడు పేగులు ఆహారాన్ని జీర్ణం చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి.

రెండేళ్ల తర్వాత టాలీవుడ్‌లోకి యంగ్ బ్యూటీ ఎంట్రీ..



హిందీ సినిమాలతో మెప్పించిన యంగ్ అండ్ గ్లామరస్ బ్యూటీ గాయత్రి భరద్వాజ్, తెలుగులో రొమాంటిక్, బడ్డీ, టైగర్ నాగేశ్వర రావు వంటి చిత్రాల్లో నటించినప్పటికీ ఆశించిన విజయం దక్కలేదు. దీంతో కాస్త గ్యాప్ తీసుకుని బాలీవుడ్‌లోనే బిజీ అయిపోయారు. అయితే, ఇప్పుడు దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తెలుగు ఇండస్ట్రీ నుంచి ఆమెకు భారీ ఆఫర్ వచ్చింది. యంగ్ హీరో సందీప్ కిషన్ నటిస్తున్న భారీ పాన్-ఇండియా ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'కరికాల'లో గాయత్రీ భరద్వాజ్ కీలక పాత్రకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటిస్తూ ప్రత్యేకంగా స్వాగతం పలికారు. 'అందమైన గాయత్రి భరత్వాజ్‌ను 'కరికాల' అద్భుత ప్రపంచంలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాం. ఇక్కడ అందం అద్భుతంతో సంగమిస్తుంది, ప్రతి కథకూ ఒక ప్రత్యేకమైన మంత్రముగ్ధత ఉంటుంది" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. 'శంబాల' సినిమాతో బాక్సాఫీస్ వద్ద హ్యాట్రిక్ విజయం సాధించిన మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్ యుగంధర్ ముని ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈమల్టీస్టారర్ ఫాంటసీ డ్రామాలో కేథరిన్, సాక్షి అగర్వాల్ కూడా నటిస్తున్నారు. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ పాన్-ఇండియా మూవీ తొలి భాగం 'కరికాల: చాప్టర్ 1'ను 2027 జూలై 2న, అలాగే 'కరికాల: చాప్టర్ 2'ను 2027 అక్టోబర్ 28న తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు మేకర్స్ పక్కా ప్లాన్ చేస్తున్నారు.

తెలుగు పరిశ్రమకు నేను జీవితాంతం రుణపడి ఉంటాను



యంగ్ బ్యూటీ శృతి హాసన్ లోకనాయకుడు కమల్ హాసన్ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ, సొంత ప్రతిభ, గ్లామర్‌తోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్నారు. కేవలం నటిగానే కాకుండా, సింగర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా మల్టీ టాలెంటెడ్ పర్సనాలిటీగా అలరిస్తున్న శృతి, కెరీర్ ప్రారంభంలో అనేక హెచ్చుతగ్గులను ఎదుర్కొన్నారు. మొదట్లో ఆమె నటించిన సినిమాలు వరుసగా ప్లాప్ అవ్వడంతో కొందరు ఆమెకు 'ఐరన్ లెగ్' అనే ముద్ర వేశారు. అలాంటి కష్ట సమయంలో అందరి సందేహాలను పటాపంచలు చేస్తూ వరుస అవకాశాలు దక్కించుకుని స్టార్ బ్యూటీగా మారారు. భారీ ప్రాజెక్ట్స్‌తో ఫుల్ బిజీగా ఉన్న శృతి.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఎమోషనల్ కామెంట్స్ చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'గబ్బర్ సింగ్' సినిమా తన సినీ ప్రయాణాన్ని ఒక్కసారిగా తిప్పిరాసిందని తెలిపారు. అందరూ తనను ఐరన్ లెగ్ అని సందేహిస్తున్న సమయంలో తెలుగు ఇండస్ట్రీ తనకు అద్భుతమైన అవకాశం ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఆ సినిమా భారీ హిట్ అవ్వడంతోనే టాలీవుడ్‌లో వరుసగా పెద్ద ప్రాజెక్ట్‌లు వచ్చాయని చెప్పారు. అందుకే తెలుగు చిత్ర పరిశ్రమకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని శృతి ఎమోషనల్ అయ్యారు.

భిన్నమైన రోల్సే నా లక్ష్యం.....



'లెనిన్'సినిమాతో భారీ విజయాన్ని సాధించిన యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.. వరుస చాన్స్‌లతో జోరు మీదున్నారు. 'ఆపరేషన్ గంగా' అనే యాక్షన్ సినిమాతో మలయాళ చిత్ర పరిశ్రమలోకి కూడా అడుగుపెట్టబోతున్న ఈ భామ తాజాగా, ఓ ఇంటర్వ్యూలోసినిమాల ఎంపిక గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. మనం చేసే సినిమాలను ఎలా ఎంచుకుంటాం, మనల్ని మనం ప్రేక్షకులకు ఎలా చూపించుకుంటాం అనే దానిపైనే మనకు వచ్చే పాత్రలు ఆధారపడి ఉంటాయని భాగ్యశ్రీ చెప్పారు. తాను ఇప్పటివరకు 'కాంత, లెనిన్, కింగ్‌డమ్ వంటి సినిమాల్లో విభిన్న పాత్రలతో అలరించానని తెలిపారు. ఇప్పుడు నటిగా తన లక్ష్యం అన్ని రకాల పాత్రలను వెతకడం, ప్రతి సినిమాలోనూ మరింత బాగా నటించడం అని చెప్పారు. ఏ పాత్ర ఇచ్చినా సరే దానిని అద్భుతంగా చేయగలననే గట్టి నమ్మకం తనకు ఉందని తెలిపారు. అందుకే తాను ఒకే రకమైన పాత్రలకే పరిమితం అయిపోతానేమోనని ఎప్పుడూ ఆందోళన చెందనని, భిన్నమైన పాత్రలు చేస్తూ ప్రేక్షకులను అలరించడమేనని చెప్పుకొచ్చారు.

గూస్‌బంప్స్ తెప్పిస్తున్న 'డోంట్ స్లీప్' టీజర్..



ఇంద్ర రామ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సరికొత్త సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ 'డోంట్ స్లీప్'. ఈ చిత్రంలో రవీంద్ర విజయ్, షమ్ దత్ సైనుద్దీన్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. 'వి డ్రీమ్ ఫిలిమ్స్' బ్యానర్‌పై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఇస్తున్న వరుస అప్‌డేట్స్‌తో సినిమాపై అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ టీజర్‌ను అక్కినేని నాగచైతన్య విడుదల చేశారు. డోంట్ స్లీప్' టీజర్‌ను విడుదల చేయడం తనకు చాలా సంతోషంగా ఉందని, ఈ టీజర్ చాలా ఆసక్తికరంగా, ఎంతో పదునుగా ఉందని అక్కినేని నాగచైతన్య చెప్పారు. ఈ సినిమాతో దర్శకుడిగా మారుతున్న షమ్ దత్ గారు, తన మొదటి ప్రయత్నంలోనే సరిహద్దులు దాటి కొత్తగా సినిమా తీయడం చూడటానికి చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ చిత్రంలో రవీంద్ర విజయ్, షమ్ దత్ సైనుద్దీన్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు